క్లుప్తంగా

బియ్యం, దుప్పట్ల పంపిణీ



అనాథాశ్రమంలో బియ్యం పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీతారాంపురంలోని అనాథాశ్రమంలో ఆదివారం రైస్ బ్యాగులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రంగౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, హరికిషన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా జయప్రకాష్‌గౌడ్



నియామకపత్రం అందుకుంటున్న గుండగాని జయప్రకాష్‌గౌడ్

భానుపురి : గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా జిల్లాకేంద్రానికి చెందిన గుండగాని జయప్రకాష్‌గౌడ్ ఎన్నికయ్యారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీ జెడ్పీటీసీ ఆకుల ఉప్పలయ్యగౌడ్, కప్పల రాంమూర్తిగౌడ్, పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్, పొన్నం యాదాగౌడ్, జలగం మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి కార్యదర్శిగా సోమన్న



నియామకపత్రం అందుకుంటున్న సోమన్న

ఆత్మకూర్ (ఎస్) : గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని నసీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్లు మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా దంతూరి సోమన్న మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చౌగాని శ్రీనివాస్‌గౌడ్, చిత్తలూరి విజయ్ కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సోమన్న ఎంపిక పట్ల సంఘం మండల అధ్యక్షుడు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు భిక్షంగౌడ్, ప్రవీణ్ గౌడ్, లింగయ్య గౌడ్, జానయ్య, వెంకటనర్సు, శ్రీను, వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.

శివ కవచ దీక్షతో మానసిక ఆరోగ్యం

భానుపురి : మానసిక ఆరోగ్యానికి శివ కవచ దీక్ష ఒక మార్గం అని శంభో లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ గురూజీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ బ్లాంకెట్ హాల్లో శంభో సాధకులకు పరిపూర్ణ యోగాచారంపై ఏర్పాటు చేసిన శివ కవచ దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. శివకవచ దీక్ష ఉన్నతమైన, ఆరోగ్యవంతమైన మానసిక స్థితికి కారణం అవుతుందన్నారు. శంభో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి శంభో సాధకులు, నిర్వాహకులు దారం శ్రీనివాస్, కాటేపల్లి నర్సింహారావు, నవీన్ హాజరయ్యారు.

విహారయాత్రలో పాలకవర్గం



రామప్ప టెంపుల్ వద్ద జీపీ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, సిబ్బంది ఆదివారం ములుగు జిల్లా రామప్ప టెంపుల్, లక్నవరం పర్యాటక ప్రాంతాలకు తరలివెళ్లారు. వారిలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

తిరుమలగిరి : వెలిశాల గ్రామంలో శనివారం రాత్రి కుక్కల దాడిలో 17 గొర్రెలు చనిపోయాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎల్లంల అయిలయ్య తన గొర్రెలను రోజువారి గానే శనివారం కొట్టంలో తోలారు. అయితే రాత్రి అయిన తరువాత కుక్కలు ఆ గొర్రెలపై దాడి చేశాయి. దీంతో 17 గొర్రెలు మృతిచెందాయి. సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

ఆరోగ్య కేంద్రాల్లో తీరిన వైద్యుల కొరత

- నియోజకవర్గంలోని పీహెచ్‌సీలకు శాశ్వత డాక్టర్ల నియామకం
- ఆనందం వ్యక్తం చేస్తున్న మండలాల ప్రజలు



డాక్టర్ పోస్టు భర్తీ అయిన అర్వపల్లి పీహెచ్‌సీ

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత తీర్చింది. ఇప్పటి వరకు తాత్కాలిక పద్ధతిలో వైద్యులను నియమించి వైద్య సేవలందిన విషయం విధితమే. ఈ కాంట్రాక్ట్ వైద్యులు మధ్యలోనే వెళ్లిపోతుండటంతో పోస్టులు తరచూ ఖాళీ అయి రోగులు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను అధిగమించుటకు రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్యశాఖ ద్వారా శాశ్వత వైద్యుల నియామకానికి శ్రీకారం చుట్టింది.

నియోజకవర్గంలో ఇలా..

నియోజకవర్గంలోని పలు పీహెచ్‌సీలకు పూర్తి స్థాయిలో వైద్యాధికారులను నియమించారు. అర్వపల్లి పీహెచ్‌సీకి డాక్టర్ మణిదీప్ నియమితులయ్యారు. అలాగే తిరుమలగిరి పీహెచ్‌సీకి డాక్టర్‌గా మల్లెల వందన, నూతనకల్ పీహెచ్‌సీకి డాక్టర్ హర్షిత, తుంగతుర్తి పీహెచ్‌సీకి లింగమూర్తి, నాగారం పీహెచ్‌సీకి నగేష్ వైద్యాధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. కాగా మద్దిరాల పీహెచ్‌సీకి కరుణసాగర్ ఇప్పటికే డాక్టర్‌గా విధులు నిర్వస్తున్నారు. చాలా ఆస్పత్రుల్లో శాశ్వత డాక్టర్లు నియమితులు కావడంతో నియోజకవర్గంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తుంగతుర్తిలోని సీహెచ్‌సీ వైద్య విధాన పరిషత్‌లోకి వెళ్లింది. ఈ ఆస్పత్రిలో కూడా డాక్టర్ల పోస్టులు భర్తీ చేస్తున్నారు.

సాధారణ కాన్పు ప్రాధాన్యం తెలియజేస్తా



సాధారణ కాన్పుల ప్రాధాన్యతను ప్రజలు గుర్తించేలా చైతన్య కార్యక్రమాలు చేపడతా. గర్భిణుల నమోదు నుంచి కాన్పు అయ్యే వరకు వారిపట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటాం. నేను ఇప్పటి వరకు మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేశాను. కాగా ప్రస్తుతం శాశ్వత పద్ధతిలో నూతనకల్ పీహెచ్‌సీకి నియమించబడ్డాను.

– డాక్టర్ హర్షిత, వైద్యాధికారిణి, నూతనకల్

మెరుగైన వైద్యసేవలందిస్తా



మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడానికి కృషి చేస్తా. గత ఏడాదిన్నర నుంచి పెన్‌పహాడ్ మండల పీహెచ్‌సీలో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుడిగా పనిచేశాను. ప్రస్తుతం అర్వపల్లి పీహెచ్‌సీకి పూర్తిస్థాయిలో వైద్యాధికారిగా వచ్చాను.

– చిలుకూరి మణిదీప్, వైద్యాధికారి, అర్వపల్లి

కాంగ్రెస్‌లో బయటపడిన వర్గ విభేదాలు



తిరుమలగిరి గ్రామ శివారులో గుంపులుగా ఉన్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు మరోసారి బయటపడ్డాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సూర్యాపేట రోడ్డు వైపు నాగారం మండలం ఫణిగిరి గ్రామ శివారులో ఉన్న ఓ వెంచర్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు సమాచారం ఇవ్వకపోవడంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వర్గీయులు సమావేశం వద్దకు వచ్చి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏ రోజూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోని వారు, ఎన్నికలు దగ్గర పడుతుండడంతో సమావేశం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం అక్కడ వేసిన టెంట్‌ను తొలగించారు. దీంతో అద్దంకి దయాకర్ వర్గీయులు వండిన భోజనాలను కార్యకర్తలకు పెట్టి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా అద్దంకి వర్గీయులు మాట్లాడుతూ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకుంటే స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో అద్దంకి దయాకర్ వర్గీయులు ఎండీ.నవాబ్, మహేష్, చిరంజీవి, సతీష్, అఖిల్, బిట్టు, శ్రీను, యాదగిరి, యాకస్వామి, వీరయ్య, తిరు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక



పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు



భిక్షం, మున్నూరు కాపు సంఘం

తుంగతుర్తి : తుంగతుర్తి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లబోయిన భిక్షం, గౌరవ అధ్యక్షుడిగా కాసం మల్లయ్య, ఉపాధ్యక్షులుగా గుజ్జ వేణు, అజయ్, వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర నాగయ్య, కోశాధికారిగా గుజ్జ భాస్కర్, కార్యదర్శులుగా ప్రకాశం, వెంకటేశ్వర్లు, నరేందర్, రమేష్, గౌరవ సలహాదారులుగా కోల వెంకట్రామ నర్సయ్య, సూర్యప్రకాశ్, రాజేంద్రప్రసాద్‌లతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు ఎల్లబోయిన భిక్షం మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన ము న్నూరు కాపు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాంబాబు, యాకయ్య, అనిల్, భగవాన్, శ్రీనివాస్, శివ, వెంకన్న పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఆదివారం అర్వపల్లిలోని చర్చిలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దామోదర్ పాల్, కార్యదర్శిగా రెంటాల కరుణకుమార్, ఉపాధ్యక్షుడిగా జాషువా, సహాయ కార్యదర్శిగా బోడ లూక, కోశాధికారిగా తీగల డేవిడ్‌రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోట యాకోబు, గౌరవ అధ్యక్షుడిగా ఆర్. దానియేలు, చైర్మన్‌గా వై. డానియేల్‌రెడ్డి, సలహాదారులుగా శ్యాంసుందర్, మామిడి భిక్షమయ్య, మాణిక్యం, జీవరత్నం, కమిటీ సభ్యులుగా మాదగాని ఎజ్రా, యేసుపాదం, యేసురత్నం, కరుణాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేలోతు చంద్రశేఖర్, పాస్టర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి



గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

నూతనకల్ : గౌడ కులస్తుల సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. గౌడ కులస్తులు తరతరాలుగా ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయాన్ని సమకూరుస్తున్నారని తెలిపారు. అధిక జనాభా కలిగిన గౌడ కులస్తులకు బడ్జెట్‌లో రూ.500కోట్ల నిధులు కేటాయించాలని, మద్యం దుకాణాల్లో 50శాతం రిజర్వేషన్ గౌడ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదశాత్తు మరణించిన గీత కార్మికులకు రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. గీత కార్మికుల పెన్షన్‌ను రూ. 5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్, పులుసు లింగమల్లయ్యగౌడ్, తొట్ల ప్రభాకర్‌గౌడ్, గుండబోయిన రాములు, తండు సత్యనారాయణ, బత్తుల సాయిలు, ఆకుల ఉప్పలయ్య, కప్పల రామ్మూర్తి, రేసు రాములు, యాదగిరి పాల్గొన్నారు.

తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీరేట్లు

నాగారం : భారత తపాలా శాఖలో ఉన్న అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని సూర్యాపేట జిల్లా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గౌనీ సురేష్‌గౌడ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పోస్టాఫీస్ వడ్డీరేట్లను సవరిస్తుంటుందని తెలిపారు. దీనిలో భాగంగా 2023 జనవరి 1 నుంచి పోస్టాఫీసు వడ్డీరేట్లను భారీగా పెంచిందన్నారు. సేవింగ్స్ అకౌంట్లపై 4శాతం, రికరింగ్ డిపాజిట్‌పై 5.8శాతం, టైం డిపాజిట్ అకౌంట్‌పై ఏడాదికి 6.6శాతం, మంత్లీ ఇన్‌కం స్కీంకు 7.1శాతం, నేషన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌కు 7శాతం, కిసాన్ వికాస్‌కు 7.2శాతం, సీనియర్ సిటిజన్ అకౌంట్‌కు 8శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్‌కు 7.6శాతం, పీపీఎఫ్ అకౌంట్‌కు 7.1 శాతం వడ్డీ లభిస్తుందన్నారు. పెరిగిన వడ్డీరేట్లను ప్రజలు సద్వినియోగం చేసుకొని, పొదుపు చేసుకోవాలని కోరారు. ఆయనతో పాటు పోస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



మృతుడి కుటుంబీకులతో సంతోష్‌ముదిరాజ్

అర్వపల్లి : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని టీఎంపీఎస్ రాష్ట్ర చైర్మన్ ఈదునూరి సంతోష్‌ముదిరాజ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు మల్లమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ బూర్గుల రాంబాబు, చెర్కుపల్లి ప్రవీణ్, బొడ్డు భిక్షం, జీడి సోమయ్య, బొడ్డు కిష్టయ్య, బొడ్డు సోమయ్య పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన టీజేఎస్ నాయకులు



సూర్యాపేట నుంచి ఢిల్లీకి బయలుదేరిన టీజేఎస్ నాయకులు

భానుపురి : కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మౌనదీక్ష కార్యక్రమానికి సూర్యాపేట నియోజకవర్గం నుంచి ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ నేతృత్వంలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఎనిమిదేళ్ల నుంచి విభజన సమస్యలు కొలిక్కి రావడం లేదన్నారు. కృష్ణా జలాల్లో వాటాను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మౌనదీక్షతో పాటు ఈ నెల 31న సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన – అభివృద్ధి – వాస్తవాలపై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌లో అభివృద్ధి పేరుతో ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అవినీతి, అక్రమాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు గట్ల రమాశంకర్, మాంద్ర మల్లయ్య, నారబోయిన కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు హర్షణీయం



సమావేశంలో మాట్లాడుతున్న కృపాకర్

భానుపురి : పద్మశాలీ యువజన విభాగం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఏపూరు బస్టాండ్ వద్ద పద్మశాలీ యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత బ్లడ్ చెకప్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నాయకుడు నేరేళ్ల మధుగౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ చంద్ర, జిల్లా పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు ఎల్లే సత్యనారాయణ, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇన్‌చార్జ్ గంజి రామ్‌చరణ్, ఖమ్మంపాటి రేణుబాబు, రాచకొండ శ్రీనివాస్, రాంబాబు, ఉపేంద్ర చారి, పున్న వెంకన్న, వల్దాస్ జగదీష్, కొంగరి ఉపేందర్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ మంజూరు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు షేక్ మైబెల్లి కొంతకాలంగా వెన్నెముక సమస్యతో తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. అయితే ఆపరేషన్ కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో చికిత్స చేయించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మరామలింగయ్య ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రభుత్వం నుంచి ఎల్ఓసీ ద్వారా రూ.3లక్షలు మంజూరు చేయించి ఆసుపత్రిలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు బాధితుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, తదతరులు

సూర్యాపేట రూరల్ : యాదవులు, యాదవ యువత అన్ని రంగాల్లో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు. యాదవ రాజకీయ, సంస్కృతిక చరిత్ర నూతన క్యాలెండర్‌ను జనగామ క్రాస్ రోడ్డులో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యాదవులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. యాదవులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పోలెబోయిన నర్సయ్య యాదవ్, తోట శ్రీనివాస్ యాదవ్, వజ్జె వీరయ్య యాదవ్, మర్యాద ఉపేందర్, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : అర్వపల్లిలో ఫిబ్రవరి 1నుంచి 18వరకు జరిగే శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆదివారం దేవాలయ ఆవరణలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దేవస్థానం చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, దేవస్థాన డైరెక్టర్లు కోటమర్తి మల్లయ్య, పులిచర్ల ప్రభు, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, కడారి నరేష్, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, ఆనంద్‌దీక్షితులు, పవన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ పి. శ్రీనివాస్‌రెడ్డి, పి. కృష్ణమూర్తి, జిల్లా కిరణ్, రాజలింగం, దావుల లింగయ్య, పెద్దయ్య, ఊషయ్య, పుల్లయ్య, అనిల్, వెంకన్న, నాగరాజు, వనం రమేష్, మధు, ఎం. రామ్మూర్తి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు

కోదాడ : పట్టణంలోని బోడిగుట్టపై నిర్మించిన లింగమంతుల, శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాల్లో ప్రతిష్ఠించనున్న దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలను పట్టణంలోని పలు వార్డుల్లో ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. బీజేపీ పట్టణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆకర్షణగా ప్రదర్శనలు..

లింగమంతుల దేవాలయంలో దేవతామూర్తుల ప్రతిష్ఠ కోసం పట్టణంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు ప్రదర్శిస్తున్న సంప్రదాయ నృత్యాలు, కోలాట ప్రదర్శనలు పట్టణవాసులను ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు, పట్టణంలోని బొడ్రాయి కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, రైతు సంఘం ప్రతినిధులతో ఆదివారం సమావేశం నిర్వహించారు.

సుధాకర్ పీవీసీ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్‌ల పంపిణీ



అర్వపల్లి : తిమ్మాపురం సూర్యక్షేత్రంలో జ్యూట్ బ్యాగులు ఆవిష్కరిస్తున్న మీలా మహదేవ్



సూర్యాపేట రూరల్ : సోలిపేటలో జ్యూట్ బ్యాగులు, డస్ట్‌బిన్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుధాకర్ పీవీసీ కంపెనీ ఎండీ. మీలా మహదేవ్ అన్నారు. సుధాకర్ పీవీసీ అధినేత దివంగత మీలా సత్యనారాయణ జయంతిని పురస్కరించుకొని గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సహకారంతో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసే జ్యూట్ బ్యాగులను ఆదివారం తిమ్మాపురంలోని సూర్యక్షేత్రంలో ఆవిష్కరించారు. సూర్యనారాణస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, అనంతుల కృపాకర్, గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. సుధాకర్ పీవీసీ కంపెనీ అధినేత స్వర్గీయ మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా సుధాకర్ పీవీసీ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం సోలిపేట గ్రామంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణకు జ్యూట్ బ్యాగులు, డస్ట్‌బిన్‌లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ కంపెనీ అధినేత మీలా మహదేవ్, అనంతుల కృపాకర్, గ్రీన్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి



మాట్లాడుతున్న తన్నీరు రాంప్రభు

తిరుమలగిరి : ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు కోరారు. ఆదివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటి వరకు బీసీలకు స్వయం సహాయక రుణాలు కానీ, చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకునే వారికి ఎలాంటి ఆర్థిక సహాయ, సహకారాలు కానీ అందలేదని అన్నారు. త్వరలో చేపట్టే జనగణనలో కులాల వారీగా జనాభా లెక్కించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అనంతుల శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఉపేందర్, శ్యాం, ప్రకాష్, అంజయ్య, లింగయ్య, ఉపేందర్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల మెరుగునకు కృషి

కోదాడ : మున్సిపాలిటీలో మౌలిక వసతుల మెరుగునకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 18, 19, 26, 27 వార్డుల్లో రూ.62లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రతివార్డులో సీసీరోడ్డు, డ్రెయినేజీల సమస్య లేకుండా చూస్తానని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వరరెడ్డి, వైస్‌చైర్మన్ వెంపటి పద్మ, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కర్రి శివ, కోళ్ల లక్ష్మీప్రసన్న, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

బాలికల పట్ల హింస విడనాడాలి



మాట్లాడుతున్న ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి

నూతనకల్ : సమాజంలో బాలికలపై జరుగుతున్న హింసను నివారించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి కోరారు. ఆదివారం యడవెల్లిలో కిషోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. లైంగిక నేరాల నుంచి బాలికలను రక్షించడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫణిగిరి బౌద్ధక్షేత్రం సందర్శన



ఫణిగిరి బౌద్ధక్షేత్రం వద్ద విద్యార్థులు

నాగారం : పురావస్తుశాస్త్ర విభాగంలో బుద్ధుడి చరిత్రను అధ్యయనం చేస్తున్న ముంబాయి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఆదివారం ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పురావస్తు శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ యోజన భగత్ మాట్లాడారు. భారతదేశంలోని బౌద్ధమత ఆనవాళ్ల అధ్యయనంలో భాగంగా ముంబై యూనివర్సిటీకి చెందిన 110 మంది విద్యార్థులతో కలిసి ఫణిగిరి క్షేత్రాన్ని సందర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. ఫణిగిరి బౌద్ధక్షేత్రం పురాతనమైన, గొప్ప చారిత్రాత్మకమైన ప్రాంతమని కొనియాడారు. ఫణిగిరిలో ఉన్న బౌద్ధ శిల్పాలు, కళలు అద్భుతంగా ఉన్నాయన్నారు. అనంతరం ఫణిగిరి గుట్టపై ఉన్న ప్రాచీన బౌద్ధసంపద, శిల్పాలు, మహాస్థూపాలు, విహారగదులు, బుద్ధుని జాతక కథలు పరిశీలించారు. కార్యక్రమంలో పురావస్తుశాస్త్ర విద్యార్థులు బాలాసాహెబ్, సునంద, బాధిమిత్ర, మహాదేవ్, పురావస్తు శాఖ సిబ్బంది గట్టు వీరయ్య, సోమారపు యాకయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

ఉర్సు ప్రారంభం

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండలో దక్షిణ భారత అజ్మీర్‌గా పేరుగాంచిన హజ్రత్ ఖాజా గరీబ్‌నవాబ్ 79వ ఉర్సును శనివారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా నుంచి తీసుకొచ్చిన సందల్ (గంధాన్ని)ను ఊరేగింపుగా దర్గాకు తీసుకొచ్చారు. ఉర్సు నిర్వాహకులు, మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఉర్సు అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్‌అసిఫ్‌అలీ, ఇంతియాజ్‌అలీ, ఫయాజ్‌అలీ, బాజాన్ తదితరులు పాల్గొన్నారు.